# పేకమేడ

శ్రీ అంగర
వెంకటకృష్ణారావు

ఆ వేళ శలవురోజు. సబ్ కలెక్టర్ వెంకట్రావుగారు కోర్టుకు వెళ్ల నవుసరంలేదు. అంచేత యింటివద్దనే యుండిపోయారు. ఒంట్లో కొంచెం నీరసంగావుండటంచేత షైరుకూడా వెళ్లదల్చుకోలేదు. చావిట్లో యీజీచైరుపై నికూర్చొని యీల పాడుకుంటున్నారు. ఏమియుతోచలేదు.

"లలితా! లలితా! యిలారా ఒక్కసారి. మనమిద్దరం పేకాడుకొందాం" అన్నాడు. ఇంతలో తన అయిదేండ్ల ముద్దుపట్టి లలితాకుమారి ఒకచేతితో పేకదస్తా, రెండోచేత్తో జారిపోతున్న పరికిణీతో పరుగునవచ్చింది. "లలితా! నేనొకమ్యాజిక్ చేస్తా. నువ్వుపోల్చుకో." "ఒద్దు నాన్నా. నేనివాళ సీతదగ్గర కేరన్సు నేర్చుకున్నాను. అది ఆడుదాము." "కాదు, కాదు. యిది తుంచితమాషామ్యాజిక్." "నువ్వుఆడితే ఆడు, లేకపోతే.........పోనీ—మేడకడుదామా?" ఇద్దరు ఒప్పుకున్నారు. మేడ కట్టడానికి ఆరంభించారు. సగం కట్టినారు. గాలికి పడిపోయింది. మళ్లీకట్టారు. మళ్లీ పడిపోయింది. అది ప్రకృతి.

ఇంతలో పోస్టుబంట్రోతొక కవరిచ్చేడు. అదికలెక్టరుగారు విప్పి చదివారు. చాలసంతోషించారు. లలితను ముద్దుపెట్టుకున్నారు. భార్యకు గూడా చెప్పివేశారు. ఒచ్చేవారమే అన్నారు. ఏమిటి? పెండ్లి. ఎవరికి? లలితకు. ఎచ్చట? యానామ్. అయ్యో పెద్దకలెక్టరుగారే. ఆయన గూడ నదియే. ఏమి! ఆయన మనిషి కాడా? దేముడికొడుకా? సంఘం—వేంపేయుదూ. ఆయన మాత్రం సంఘరాక్షసి వక్త్రిగహ్వారం జొరకుండునా. లలితకు ఏదోపెండ్లి అయిపోయింది.

లలితభర్తనాలుగవఫారం చదువుతున్నాడు. బహుతెలివైనవాడు. చురుకైనవాడు. ఆనర్సు ప్యాస్ అయాకా ఇంగ్లండు పంపాలని తండ్రికి, మామగారికికూడ కలదు. అల్లుడు ఐ. సి. ఎస్. అయితే మామగారికి గొప్పకాదూ? మరి. కాని అతనికి మొదటినుండియు ఉబ్బసంగలదు. అది బాగా పెద్దదగుచుండెను. ఎన్నిమందులునూ పనిజేయవయ్యెను. జబ్బుముదిరిపోయింది. పూతికయిపోయాడు. మాటలాడడానికి కూడా శక్తిలేదు. బడి మానేశాడు. అతని గురించి ఉత్తరాలు వెంకట్రావుగారికి వస్తూండేవి. ఒక్కనాటి సాయంసమయమున వెంకట్రావుగారికి ఆకబురు తెలిసిపోయింది. మనిషి కొయ్యబారిపోయాడు. లలితను తల్చుకొన్నాడు.

అవి లలిత దుర్దినములు. కాకపోయిన నట్లు జరిగియుండునా. అమాయకబాలిక. తల్లిదండ్రులు తన్నుజూచి ఏడ్చినప్పుడెల్ల తానుగూడ కంటతడిపెట్టెడిది. తెలిసీతెలియని ఘోష. "నాన్నా ఎందుకేడుస్తావు? నన్ను రోజూ బొట్టుపెట్టుకో మనేవాడవు. ఇప్పుడే మిలొగంటొక్క ఆవ గులాబిమొక్క బాగాపూసింది. పువ్వులుపెట్టుకోనా?" ఏమిటంటాడు! అల్లాగే అనేవాడు.

"నాన్న యెందుకు దుఃఖపడుతాడు. ఆవేళ పేకమేడ కడితే చాలసంతోషించాడు. అది యివాళకూడా కడుతా. నాన్నా! పేకమేడ కడుతారా." "అమ్మా! అలాగే. కట్టు, చూస్తా. లలిత మేడ కట్టుట యారంభించింది. సగం కట్టింది. ఒకముక్క పడిపోయింది. "నాన్నా! రాజు పడిపోయాడు. మేడంతా కూలి పోయింది." వెంకట్రావుదేహం ఆపాదమస్తకం మండింది. వెఱ్ఱివాడయిపోయాడు. సముద్రతరంగాలలా వస్తున్న కన్నీటిబిందువుల నాపుకోలేక పోయాడు. "తల్లీ! నావెఱ్ఱితల్లీ! అలాగే! నీ రాజు పడిపోయాడు. నీమేడ కూలి పోయింది. నిజమే." "నాన్నా! పోనీ! యీ రాజు పోతే మరోటుంది. దీనికి మధ్య చీటుంది. అది చూడలేదు నువ్వు. ఇదిగో క్రొత్తగా కడుతున్నా" యీసారి లలిత స్వంతంగా యెంచుకుందిరాజుని. కట్టింది మేడ. నిలవదూ?

●

"లలితా! నీమేడనిల్చింది. నువ్వెంచుకున్న రాజు మరి. అమ్మా మరిసంఘం? భయమేస్తూంది. ఆ! భయం! లేదు. లేదు. నాకు భయం లేదు. యీసారి నువ్వే యెంచుకోరాజుని. నీకా స్వతంత్రంయిచ్చాను."

లలిత స్కూల్ ఫైనల్ ప్యాస్ అయింది. మరి చదువదల్చుకోలేదు. తండ్రికూడా మానివేయమన్నాడు. తన ఛాయాపటమును దీయించింది. దానిని పత్రికలో వేయించింది. వరుడు కావలెనన్నది. బ్రాహ్మణుడై యుండవలెనన్నది. 20 సం॥ దాటకూడదు.

●

లలిత కిప్పుడేమీ? హాయిగావుంది. సిరంతర దాసదాసీజన పరివేష్టితంబైన యొక దివ్యభవనం ప్రవేశించింది. అందుండు వింతలూ—ఆ సోఫాలు—ఆ పదార్థములు. ఓ! ఏమిశోదవ. డాక్టర్ రమేశచంద్రుడుగారి యిల్లు. అతని కుమారుడు లలితా మోహన్; లలితభర్త. అది అతనికి వివాహానంతరం వచ్చినపేరుకాదు. అతనిపేరే అంత.

●

ఒకమారు పెద్దపండుగకు లలిత వచ్చింది. ఆమెనుజూచి వెంకట్రావుగారుమురిసిపోయారు. అతని ఆనందానికి అంతులేదు. పూర్వసంగతులు తలుచుకున్నాడు. మళ్లీ పేకమేడ కడుదామన్నాడు. "లలితా! పేకమేడ కడుదాం రా." యిద్దరూ కట్టనారంభించారు. కడుతున్నారు. ఎంత? ఎంతో! అంతులేదూ? లేదు. పడిపోదూ? పోదు. యింకా కడుతున్నారు.